Registered No. HSE-49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 5] AMARAVATI, TUESDAY, 5th FEBRUARY, 2019.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADEESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th February, 2019.

## L. A. BILL No. 5 of 2019.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT, 1977.

Be, it enacted by the Legislature of State of Andhra Pradesh in the Seventieth year of Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers] (Amendment) Act, 2019. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 29th January, 2019.

2. In the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (herein after referred to as the principal Act), in section 2, in clause (1), for the words, "lands assigned", the words "lands or house sites assigned" and for the words, "landless poor persons" wherever they occur, the words, "landless or homeless poor persons" shall be substituted. Amendment of Section 2

**3.** In the principal Act, in section 3,- Amendment of Section 2

(i) after sub-section (2), the following sub-sections shall be inserted, namely:-

"(2A) No assignee shall transfer any assigned house site, and no person shall acquire any assigned house site, either by purchase, gift, lease, mortgage, exchange or otherwise, till completion of the period of 20 years from the date of assignment.

(2B) Where the assigned House site was alienated by the assignee as on the date of commencement of this Act, such house site shall be regularized in favour of the alienee as one- time measure.

(2C) The eligible family shall be assigned house site only once in life time."

(ii) in sub-section(3), after the expression "sub-section(2)" the expression "or sub-section(2A)" shall be inserted.

Repeal of Ordinance No. 1 of 2019.

4 . The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers)(Amendment) Ordinance, 2019 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

It came to the notice of the Government that most of the assigned House Sites in the State have been alienated in favour of third persons by the assignees for their day-to-day needs and most of the alinees do not have any rights over the said house sites and are being suffering years together.

In this regard, a meeting of Group of Ministers was held on 04-9-2018 for regularization of encroachments in Vijayawada Municipal Corporation limits and they recommended to amend the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 with the following stipulations:

a) The amendment shall only applicable for assigned house sites in urban areas only and will not apply to all assigned Agricultural lands and house sites in rural areas of the State.

b) The assignees will have alienable rights on completion of 5 years from the date of assignment.

c) The family will be eligible for assignment of house site pattas only once in life time.

The above recommendation was placed before the Council of Ministers on 6-9-2018 and the same was approved with following modifications vide resolution No.378 / 2018 as follows:

1) The amendment shall be applicable for assigned house sites in Urban areas of the State only.

2) Alienable right shall be given to the assignees of the house sites in Urban areas after completion of 5 years period from the date of Assignment.

3) Assignment of House site shall be granted only once in a lifetime to the family of the eligible person.

4) The alienable right period shall be amended from 2 years to 5 years for the future regularization cases in G O.Ms.No.388, Revenue (Assn.I) Department, dated. 24-8-2017. However, in cases where regularization is already done the condition of alienable rights after 2 years will remain unaltered.

Further, Government have taken a decision to provide alienable rights to the assignees of House sites in rural areas of State also on par with urban areas, after a period of five (5) years from the date of assignment. The Cabinet has accepted the above decision vide their resolution No.503/ 2018, dated: 06.11.2018.

Subsequently Government have taken the following decisions vide Cabinet Resolution No.25/ 2019, dated: 21.01.2019.

i. No assignee shall transfer any assigned house site, and no person shall acquire any assigned house site, either by purchase, gift, lease, mortgage, exchange or otherwise, till completion of the period of twenty (20) years from the date of assignment.

ii. Where the assigned House site was alienated by the assignee as on the date of commencement of this Ordinance, such house site shall be regularized in favour of the alienee as a onetime measure.

iii. The eligible family shall be assigned house site only once in life time".

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.1 of 2019) was promulgated by the Governor on the 28th January,2019.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**K. E. KRISHNA MURTHY,**
Deputy Chief Minister
Revenue, Stamps, Registration & Endowments.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution India.

**K. E. KRISHNA MURTHY,**
Deputy Chief Minister
Revenue, Stamps, Registration & Endowments.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 5వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2019, జనవరి 29వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1977లోని 9వ చట్టము.

2. (ఇందు ఇటు మీదట (ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (1)లో గల "అసైను చేయబడిన భూములు" అను పదములకు బదులుగా "అసైను చేయబడిన భూములు లేదా ఇంటి స్థలములు" అను పదములను మరియు "భూమిలేని పేదలు" అను పదములు ఎక్కడ వచ్చినను వాటికి బదులుగా "భూమిలేని లేదా గృహములేని పేదలు" అను పదములను ఉంచవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2) తరువాత ఈ క్రింది ఉపపరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

"(2ఏ) అప్పగింతపొందిన ఏ వ్యక్తియు అసైను చేయబడిన ఇంటి స్థలమును బదిలీ చేయరాదు, మరియు అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలమును కొనుగోలు, బహుమతి, లీజు, తనఖా, మార్పిడి లేదా ఇతర విధముగా అప్పగింత పొందిన తేదీ నుండి ఇరవై (20) సంవత్సరముల కాలావధి ముగిసేవరకు ఏ వ్యక్తియు ఆర్జించరాదు.

(2బీ) ఈ చట్టపు ప్రారంభ తేదీనాడు అప్పగింత పొందిన వ్యక్తి అసైను చేయబడిన ఇంటి స్థలమును పొందిన యెడల అట్టి ఇంటి స్థలమును ఒకే పర్యాయపు చర్యగా అప్పగింత పొందిన వ్యక్తికి అనుకూలంగా క్రమబద్ధం చేయబడవలెను.

(2సీ) అర్హతగల కుటుంబమునకు జీవితకాలంలో ఒకే ఒకసారి మాత్రమే ఇంటి స్థలమును అసైను చేయడం జరుగుతుంది.".

(ii) ఉపపరిచ్ఛేదము (3)లో "ఉపపరిచ్ఛేదము (2)" అను పదబంధము తరువాత "లేదా ఉపపరిచ్ఛేదము (2ఏ)" అను పదబంధమును చొప్పించవలెను.

2019లోని 1వ అధ్యాదేశము రద్దు.

3. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2019 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రంలోని అసైను చేయబడిన ఇంటి స్థలములు చాలా వరకు, వాటి అప్పగింత పొందిన వ్యక్తులు తమ తమ దైనందిన అవసరాల కొరకు మూడవ వ్యక్తులకు అన్యాక్రాంతము చేయబడుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. మరియు సదరు ఇంటి స్థలములపై చాలామంది అసైను చేయబడిన వ్యక్తులు వాటిపై ఎటువంటి హక్కులు లేకుండా, సంవత్సరముల తరబడి ఇక్కట్ల పాలవుతున్నారు.

ఈ విషయంలో, విజయవాడ పురపాలక కార్పొరేషను హద్దులలోని అన్యాక్రాంతములను క్రమబద్ధీకరించేందుకు ఒక మంత్రుల బృందం 4-9-2018 తేదీన సమావేశమై, ఈ క్రింది నిబంధనలతో ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను సవరించడానికి సిఫారసు చేసింది:-

(ఎ) సవరణ, పట్టణ ప్రాంతాలలోని అసైను చేయబడిన ఇంటి స్థలములకు మాత్రమే వర్తించవలెను. మరియు రాష్ట్ర మండలి గ్రామీణ ప్రాంతాలలోని అసైను చేయబడిన వ్యవసాయ భూములు మరియు ఇంటి స్థలములకు వర్తించదు.

(బి) అప్పగింత పొందిన వ్యక్తులు, అప్పగింత పొందిన తేదీ నుండి 5 సంవత్సరములు పూర్తి అయిన మీదట, అన్యాక్రాంతము చేయదగిన హక్కులను కలిగి ఉండవలెను.

(సి) అర్హత గల కుటుంబమునకు జీవిత కాలంలో ఒకేసారి మాత్రమే ఇంటి స్థలము పట్టాలు పొందడానికి అర్హులై ఉందురు.

పై సిఫారసులను 6-9-2018 తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశములో ప్రవేశపెట్టబడినాయి. మంత్రిమండలి తీర్మానము నెం.378/2018 ద్వారా ఈ క్రింది మార్పులతో సదరు సిఫారసులను ఆమోదించింది:-

(1) సవరణ, రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో గల అసైను చేయబడిన ఇంటి స్థలములకు మాత్రమే వర్తించవలెను.

(2) అసైను చేయబడిన తేదీ నుండి 5 సంవత్సరముల కాలావధి ముగిసిన మీదట, పట్టణ ప్రాంతాలలోని అప్పగింత పొందిన వ్యక్తులకు అన్యాక్రాంతము చేయు హక్కు ఇవ్వడం జరుగుతుంది.

(3) అర్హత గల కుటుంబములోని వ్యక్తికి జీవితకాలంలో ఒకేసారి మాత్రమే ఇంటి స్థలము అసైను చేయడం జరుగుతుంది.

(4) 24-8-2017 తేదీ గల రెవిన్యూ (అసైను I) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 388లో భవిష్యత్తులో క్రమబద్ధీకరణ కేసులకు అన్యాక్రాంతము చేయదగు హక్కు కాలావధిని 2 సంవత్సరముల నుండి 5 సంవత్సరములకు సవరించడం జరిగింది. అయినప్పటికిని ఇదివరకే క్రమబద్ధీకరణ జరిగిన కేసులలో 2 సంవత్సరముల అన్యాక్రాంతము చేయదగు కాలావధిని మార్పు లేకుండా ఆ విధంగానే ఉంచడం జరిగింది.

అంతేకాక, అసైను చేయబడిన తేదీ నుండి 5 సంవత్సరముల కాలావధి తరువాత, పట్టణ ప్రాంతాలలోని వారితో సమానంగా, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలోని అసైను చేయబడిన ఇంటి స్థలములకు కూడా అన్యాక్రాంతము చేయు హక్కులను సమకూర్చవలెనని ప్రభుత్వము నిర్ణయించింది. 6-11-2018 తేదీగల తీర్మానము నెం.503/2018 ద్వారా పై నిర్ణయమును మంత్రిమండలి ఆమోదించింది.

దరిమిలా, 21-1-2019 తేదీగల మంత్రి మండలి తీర్మానము నెం. 25/2019 ద్వారా ప్రభుత్వము ఈ క్రింది నిర్ణయములు తీసుకోవడం జరిగింది.

(i) అప్పగింతపొందిన ఏ వ్యక్తియు అసైను చేయబడిన ఇంటి స్థలమును బదిలీ చేయరాదు, మరియు అసైను చేయబడిన ఏదేని ఇంటి స్థలమును కొనుగోలు, బహుమతి, లీజు, తనఖా, మార్పిడి లేదా ఇతర విధముగా అప్పగింత పొందిన తేదీ నుండి ఇరవై (20) సంవత్సరముల కాలావధి ముగిసేవరకు ఏ వ్యక్తియు ఆర్జించరాదు.

(ii) ఈ అధ్యాదేశపు ప్రారంభ తేదీనాడు అప్పగింత పొందిన వ్యక్తి అసైను చేయబడిన ఇంటి స్థలమును పొందినయెడల అట్టి ఇంటి స్థలమును ఒకే పర్యాయపు చర్యగా అప్పగింత పొందిన వ్యక్తికి అనుకూలంగా క్రమబద్ధం చేయబడవలెను.

(iii) అర్హతగల కుటుంబమునకు జీవితకాలంలో ఒకే ఒకసారి మాత్రమే ఇంటి స్థలమును అసైను చేయడం జరుగుతుంది.".

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను తగు విధముగా సవరించడానికి నిర్ణయించబడినది.

శాసనమండలి అధివేశనావసానమై, సమావేశములో లేనందున, పై నిర్ణయమును వెంటనే అమలుపరచుటకు నిర్ణయించబడినందున 2019, జనవరి 28వ తేదీన గవర్నరు, ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేయడం జరిగింది.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే పై నిర్ణయమును అమలు చేసేందుకు ప్రవేశపెట్టబడినది.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ శాఖ.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh, at A.P. Legislative Assembly Press, Velagapudi, Amaravati.